ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet
Edition
శనివారం 17 జనవరి 2026 www.prajaswaramdailly.com 2 PM

# తొలి వందేభారత్ స్లీపర్ రైలు

**జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోదీ**


**కోల్ కత్తా, ప్రజాస్వరం**

దేశంలోనే తొలి వందేభారత్ స్లీపర్ రైలును ప్రధాని మోదీ శనివారం ప్రారంభించారు. పశ్చిమ బెంగాల్‌లోని హావ్‌డా– అస్సాంలోని గువాహటి (కామాఖ్య) మధ్య రాకపోకలు సాగించే ఈ స్లీపర్ రైలుకు ఆయన జెండా ఊపారు. అంతకుముందు స్లీపర్ రైల్లో ప్రయాణించే విద్యార్థులతో మోదీ ముచ్చటించారు. మోదీ పశ్చిమ బెంగాల్‌లో పర్యటిస్తున్నారు.



# దుబ్బాకలో గులాబీ జెండా ఎగరేయాలి

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక / సిద్దిపేట (ప్రజాస్వరం) : దుబ్బాకలో మరోసారి గులాబీ జెండా ఎగురవేసి మనందరికి మంచి పేరు తేవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. దుబ్బాకపై కేటీఆర్, హరీశ్ రావుల ప్రత్యేక దృష్టి ఉంటుందని ప్రతి ఒక్కరు గెలుపుకోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాకలో అన్ని సీట్లు గెలిచి మన సత్తా చాటాలన్నారు. కెసీఆర్ సొంత గడెనా సిదిపేట జిల్లా దుబ్బాకలో గెలిచి మీన సత్తా ఏమీటో మరోసారి చూపాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయలేక చేసేదేం లేదని ఎద్దేవ చేశారు.మన ప్రభుత్వం చేసిన అభివృద్దే తప్ప వారు చేసిందేమీ లేదన్నారు. మన ప్రభుత్వం మంజూరు చేసిన రూ.15 కోట్ల నిధులను రద్దు చేసి పేరు మార్చి అవే పనులను ఈ ప్రభుత్వం చేపడుతుం దన్నారు. దుబ్బాక చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకోవాలని ఆ భాద్యత మన అందరి పై ఉందన్నారు . ఏ వార్డులో ఏ రిజర్వేషన్ వచ్చిన అందరం కలిసి పని చేయాలని ఎవరు నారాజ్ కావొద్దని కోరారు.. అన్ని ఎన్నికల కంటే ఈ ఎలక్షన్ చాలా కీలకమైనదన్నారు. 20 వార్డులను అన్నీ కూడా గెలిచి సత్తా చాటాలన్నారు.ఈ సమావేశం లో ఆయా వార్డుల నాయకులు పాల్గొన్నారు.




# రిజర్వేషన్లు ఖరారు

## కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్లకు..

### 121 మున్సిపాలిటీల్లో 5 ఎస్టీ, 17 ఎస్సీ, 38 బీసీలకు

### 50 శాతం మహిళలకు కేటాయింపు

**హైదరాబాద్,ప్రజాస్వరం**

తెలంగాణలో కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్‌ల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. 121 మున్సిపాలిటీల్లో 5 ఎస్టీ, 17 ఎస్సీ, 38 బీసీలకు కేటాయించారు.మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కేటాయించినట్లు మున్సిపల్ శాఖ డైరెక్టర్ శ్రీదేవి తెలిపారు. ఈ మేరకు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.

కొత్తగూడెం కార్పొరేషన్– ఎస్టీ జనరల్
రామగుండం కార్పొరేషన్– ఎస్సీ జనరల్
మహబూబ్‌నగర్ కార్పొరేషన్– బీసీ మహిళ
మంచిర్యాల కార్పొరేషన్– బీసీ జనరల్
కరీంనగర్ కార్పొరేషన్– బీసీ జనరల్
జీహెచ్‌ఎంసీ–మహిళా జనరల్
గ్రేటర్ వరంగల్ –జనరల్
ఖమ్మం కార్పొరేషన్–మహిళా జనరల్
నల్గొండ కార్పొరేషన్–మహిళా జనరల్
నిజామాబాద్ కార్పొరేషన్– మహిళా జనరల్



# కనులపండువగా రథోత్సవం

**తూప్రాన్ జనవరి 17( ప్రజా స్వరం) , పూర్ణరాజు గౌడ్ ప్రతినిధి**



తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ రామప్ప ఆలయంలో మూడో రోజు ఘన రథోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సిద్దిపేటజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి హాజరయ్యారు. తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మూడు రోజులపాటు శ్రీ భవానీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో జాతర ఉత్సవాలను సర్పంచ్ గొల్లపల్లి సంతోష్ రెడ్డి మరియు పాలక మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆలయ పూజారి సలక అత్రేయ శర్మ మాట్లాడుతూ... స్వయం భూ రామలింగేశ్వర స్వామి మకర సంక్రాంతి పండగ జాతర ఘనంగా ఏర్పాట్లు చేసిన పాలక వర్గానికి పోలీస్ సిబ్బందికి గ్రామ యువకులు బాగా పని చేశారాని అందరికి బాగువంతుడు చల్లగా చూస్తారని ఆయన అన్నారు మూడు రోజులపాటు జాతర ఉత్సవాలను వైభవ్వేత్తంగా నిర్వహించారు మూడవరోజు శనివారం రథోత్సవం హోమం పూజా కార్యక్రమంలో భారీగా భక్తులు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో నాచారం దేవాలయ చైర్మన్ రవీందర్ గుప్తా నారాయణ గుప్తా మామిళ్ళ కృష్ణ భాస్కర్ రెడి భగవాన్ రెడి జయరాంలు నవీన్ గౌడ్ లక్ష్మణ్ శ్రీరాంలు తిరుపతి రెడి సురేందర్ రెడి నరేందర్ రెడి తూప్రాన్ మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్ రమేష్ ముదిరాజ్ మధు గౌడ్ గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు



# అస్తిత్వం దెబ్బతీస్తే సహించం

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**బీఆర్ఎస్ ర్యాలీని అడ్డుకున్న పోలీసులు**

**కోర్టు అనుమతి తీసుకొని మళ్లీ ర్యాలీ నిర్వహిస్తాం : తలసాని**

**హైదరాబాద్, ప్రజాస్వరం**

“జంట నగరాల అస్తిత్వం దెబ్బతీస్తే ఉపేక్షించం. ప్రజలకు నిరసన హక్కు లేకుండా చేశారు. ప్రజల దీవెనలతో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. తుగ్లక్ పనులు చేస్తోంది” అని కేటీఆర్ అన్నారు. సికింద్రాబాద్ కార్పొరేషన్ కోసం బీఆర్ఎస్ ర్యాలీకి సిద్ధమైంది. సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ.. మాజీ మంత్రి తలసాని ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఎంజీ రోడ్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు భారీ శాంతి ర్యాలీకి నేతలు బయలుదేరారు. అయితే.. తమను పోలీసులు అడ్డుకున్నారని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కోర్టు నుంచి అనుమతి తీసుకుని మళ్లీ ర్యాలీ నిర్వహిస్తామని ఆ పార్టీ నేత తలసాని అన్నారు. తాము నిర్వహిస్తున్నది శాంతియుతమైన ర్యాలీ అని.. అందరినీ ఆహ్వానించినట్లు తెలిపారు. ర్యాలీని అడ్డుకోవడం ప్రభుత్వానికి మంచిది కాదని మండిపడ్డారు.





# హాట్ ఎయిర్ బెలూన్ అత్యవసర ల్యాండింగ్

**హైదరాబాద్, ప్రజాస్వరం**

హాట్ ఎయిర్ బెలూన్ అత్యవసరంగా ల్యాండింగ్ అయ్యింది. హైదరాబాద్‌లోని నెక్నాంపూర్ చెరువు వద్ద అత్యవసరంగా ల్యాండ్ కాగా, సాంకేతిక లోపంతో గాలి తగడంతో బురదలో దిగింది. అందులో ఉన్న ముగ్గురు పర్యాటకులు సురక్షితంగా బయటపడ్డారు. దీంతో ప్రమాదం తప్పింది.

# రూ.లక్ష 90వేలు పలికిన క్షేత్రగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ

మేడ్చల్,(ప్రజాస్వరం):మేడ్చల్ జిల్లా ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధి ఘనపూర్ గ్రామంలోని క్షేత్రగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న వార్షిక మహోత్సవాల సందర్భంగా పూజలందుకున్న లడ్డును శుక్రవారం కనుమ పండుగ జాతర ముగింపు సందర్భంగా వేలంపాట నిర్వహించారు.ఈ వేలంపాటలో రాజబొల్లారం తాండకు చెందిన మిత్రులు మాలోత్ పాండ్యరాజు, గోగులోత్చందర్ లు కలసి రూ.1లక్ష 90 వేలకు దక్కించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం రోజులుగా ప్రత్యేక పూజలు అందుకున్నలడ్డును దక్కించుకోవడం సంతోషంగా ఉందన్నారు.రాజ బొల్లారం తాండతో పాటు ఎల్లంపేట మున్సిపాలిటీ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.

